తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

శేష,మకరవాహనాలపై కపిలేశ్వరుడు

తిరుపతి,ఫిబ్రవరి 11ప్రభాతవార్త:

ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో బుధవారం రాత్రి శేష వాహనంపై ఊరేగి స్వామి వారు భక్తులకు అభయమిచ్చాడు. తన శిరస్సుపై పరమోశ్వరుడు శేషుని పడగలు గొడుగుగా వహించి పూజలందుకుంటున్నారు. ఉదయం బ్రహ్మోత్సవాల్లో సోమస్కంధమూర్తిగా కామాక్షి అమ్మవారితో కలసి మకరవాహనంపై ఊరేగారు. మధ్యాహ్నం సోమస్కంధమూర్తి, కామాక్షి అమ్మవారికి వేడుకగా విశేష స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ వాహన సేవల్లో ఆలయ సూపరింటెండెంట్ కె.పి.చంద్రశేఖర్ , టెంపుల్ ఇన్స్పెక్టర్లు దామోదర్, రవికుమార్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

కల్పవృక్ష వాహనంపై
మోక్షప్రదాతగా కళ్యాణ వెంకన్న
వైభవంగా కళ్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు

చంద్రగిరి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:

కల్పవృక్ష వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రాజగోపాలస్వామి అలంకరణలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా స్వామివారిని బుధవారం వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపారు. శ్రీదేవి భూదేవి సమేత స్వామివారి ఉత్సవమూర్తులను మండపానికి తీసుకువచ్చారు. నాలుగవ రోజు ఉదయం స్వామివారు తన దేవేరులతో కలసి శ్రీరాజగోపాల స్వామివారి అలంకరణలో చంద్రకోలు, దండం ధరించి కల్పవృక్ష వాహనంపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ వి.వీరబ్రహ్మం, సిపిఎస్వో మురళికృష్ణ, ఎస్పీ సుబ్బరాయుడు, టిటిడి చీఫ్ పిఆర్వో, ఆలయ ప్రత్యేకాధికారి టి.రవి, ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ వరలక్ష్మి, ఏఈఒ ఎం.గోపినాద్, ఆలయ కంకణభట్టార్ బాలాజీ రంగకుమార్, సూపరింటెండెంట్స్ రాజ్‌కుమార్, వల్లంశెట్టి రమేష్‌బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ డి.మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారథి, నారాయణాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

సర్వభూపాల వాహనంపై..

రాజులకు రాజు రారాజు అయిన దేవదేవుడు శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారు బుధవారం రాత్రి విశ్వంలోని రాజులనే వాహనంగా చేసుకుని సర్వభూపాల వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 8 గంటలకు స్వామివారు సర్వభూపాల వాహనంపై సమస్త రాజ లాంఛనాలతో తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

వైభవంగా శ్రీకాళహస్తీశ్వరుని ధ్వజారోహణం
శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

.ధ్వజస్థంభం ఎదురుగా పూజలు నిర్వహిస్తున్న దృశ్యం, ధ్వజస్థంభంపై వస్త్రాలను ఆధిరోహిస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో శాస్త్రోక్తంగా,కన్నుల పండుగా కైలాసనాధుని తిరునాళ్ళుకు ధ్వజారోహణం నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం 1 గంటకు పూజల్ని ప్రారంభించారు.మంగళవారం సాయంత్రం భక్త కన్నప్ప ధ్వజారోహణ తరువాత బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఉదయం 10గంటలకు పట్టణ ప్రజలకు వెండిపల్లకీల్లో స్వామి అమ్మవార్లు దర్శనమిచ్చి ఆలయానికి చేరుకున్న తరువాత స్వామి గర్భగుడి ఎదురుగా స్థానిక సంప్రదాయం మేరకు పంచమూర్తుల్ని ప్రతిష్టించారు. వెండిపల్లకిలో భోళాశంకరుని, దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని పడమర దిక్కుగా ప్రతిష్టించగా ఎదురుగా ధ్వజస్థంభం తూర్పు అభిముఖంగా దర్శనమిచ్చింది. అలాగే ఉత్తరాభిముఖంగా వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని దక్షిణాభిముఖంగా వినాయకుని ప్రతిష్టించారు.అభిషేక దీక్షా గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ గురుకుల్,ఆలయ ప్రధానర్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్స్ పర్యవేక్షణలో వరదా గురుకుల్, పరశురాం గురుకుల్,వేదపండితులు బాలసుబ్రమణ్యం, సీనియర్ వేదపండితులు పౌరోహితులు అర్థగిరి, శ్రీనివాస శర్మ వేదమంత్రాల్ని పఠిస్తుండగా అష్టదిక్పాలకులు, పంచపాలకులు,వరుణదేవుని కలశాల్ని ప్రతిష్టించారు. వాటి ముందు ప్రధాన కలశాన్ని దాని ముందు హోమాన్ని ఏర్పాటు చేశారు. శాస్త్రోక్తంగా సంకల్పం జరిపారు. స్వామి అమ్మవార్లకు పండ్లు,పత్రి,పూలతో కూడిన పళ్ళెముల్ని ఊరేగింపుగా నాయకులు, అధికారులు తీసుకొని ధ్వజస్థంభం నుంచి స్వామి గర్భగుడిలో ప్రదక్షిణలు జరిపారు. అనంతరం మళ్ళీ హోమాలు జరిపారు. అనంతరం శాస్త్రోక్తంగా మొదట ఆలయం నుంచి ధ్వజమింటిని ఆధిరోహించారు.ఆ తాడుతో పాటు ధ్వజ సంకేతం కల్గిన పటాన్ని ధ్వజ స్థంభంమీదికి అధిరోహింపజేసారు. అనంతరం భక్తి శ్రద్ధలతో పూజలు, వేదమంత్రాలతో పునీతమైన కలశాల్లోని నీటితో ధ్వజస్థం భానికి అభిషేకాలు జరిపారు.బలి ముద్దల నివేదన జరిపాక ఉత్సవర్లకు ధూపదీప నైవేద్యం సమర్పించారు.అనంతరం గర్భాలయంలో మూల విరాట్టుకు దీపారాధన జరిపారు. దాంతో ధ్వజారోహణ కార్యక్రమాలు ముగిశాయి.

ఈ కార్యక్రమాల్లో ఉభయదారులు బయ్యా నాగమ్మ కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఏర్పాట్లను ఇఒ డి.బాపిరెడ్డి, చైర్మెన్ కొట్టె సాయిప్రసాద్ లు హాజరు కాగా సిబ్బంది వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. వచ్చిన భక్తులకు ఉభయదారులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషనం యాదవ్,, టెంపుల్ ఇన్స్పెక్టర్లు వెంకటస్వామి,సుదర్శనం, సూపరింటెండెంట్లు పర్యవేక్షణలో ,వారి సిబ్బంది పర్యవేక్షించారు.కాగా ఈ కార్యక్రమాలకు ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్, బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితారెడ్డి,ధర్మకర్తల మండలి సభ్యులు దండి రాఘవయ్య,పగడాల మురళి, నాగరాజు ,వైశాలి,లక్ష్మమ్మ, రజని, కౌసల్య,వాకచర్ల గుర్రప్పశెట్టి, గోపినాథ్, సావిత్రి, లక్ష్మీనారాయణ, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

పద్మావతి వర్సిటీలో ముగిసిన సదస్సు

యూనివర్సిటీ(తిరుపతి),ఫిబ్రవరి 11ప్రభాతవార్త:

ఐఐఎస్ఈఆర్ పుణే ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్ (లెవల్-1) బుధవారం ముగిసింది. ఈ వర్క్‌షాప్ ప్రారంభ దశ పరిశోధకుల వృత్తిపరమైన, ఔత్సాహిక ,బోధనా నైపుణ్యాలను బలోపేతం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.మొదటి రోజు కమ్యూనికేషన్ , ప్రెజెంటేషన్ నైపుణ్యాలు, అంశంపై ఉత్సాహభరితమైన సెషన్లు నిర్వహించారు. ఇంటరాక్టివ్ పద్ధతులు ,వాస్తవ జీవిత ఉదాహరణల ద్వారా ప్రభావవంతమైన ప్రెజెంటేషన్లు రూపొందిస్తూ సమర్థవంతంగా సమర్పించారు. చివరగా నిర్వహించిన ప్రెజెంటేషన్ పోటీలో గ్రూపులు తమ తుది ప్రదర్శనలు ఇచ్చి, నిర్మాణాత్మక సూచనలు పొందారు. ఇది వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించింది. పరిశోధన సమస్యలను వ్యాపార అవకాశాలుగా ఎలా మలచుకోవాలో ప్రత్యక్ష అనుభవం ద్వారా వివరించారు.పాల్గొనేవారు ఔత్సాహిక దృక్పథం అభివృద్ధి, మార్కెట్‌కు అనువైన సమస్యల గుర్తింపు, స్టార్టప్ వ్యవస్థలో వ్యవస్థాపకులు, పెట్టుబడిదారులు, విక్రేతలు, వినియోగదారుల పాత్రలపై అవగాహన పొందారు. వినూత్న బోధనా విధానాలు , కెరీర్ అవకాశాలుమూడవ రోజు డాక్టర్ మాన్వా దివాకర్ జోషి "సైన్స్ విద్యలో వినూత్న బోధనా విధానాలు" పై సమగ్రంగా వివరించారు.

రాత్రి ఉత్సవం
వెండి అంబారిలో ఆదిదంపతుల రాజసం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఎన్నో ప్రత్యేకతలు చోటు చేసుకున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ఉత్సవాలకే ప్రాధాన్యత ఇస్తారు. ఈనేపథ్యంలో బుధవారం దేవరాత్రి సందర్భంగా స్వామి అమ్మవార్లు వెండి అంబారిలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ ఉత్సవాన్ని 'ఆహ్వానోత్సవం' అని కూడా పిలుస్తారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయంలో ధ్వజారోహణం జరిగిన తరువాత సాయంత్రం స్వామి అమ్మవార్లతో పాటు పంచమూర్తుల్ని ముస్తాబు చేసి పురప్రదర్శనకు తరలించారు. ముందు వినాయకుడు వెళుతుండగా వెనుక వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి, వెనుక జ్ఞాన ప్రసూనాంబ సమేత సోమాస్కందమూర్తి వెండి అంబారిలో భక్తులకు దివ్యదర్శనం ఇస్తూ నాలుగుమాడావీధుల్లో వెలసిన నవసంధి వినాయకులతో పాటు పరివార దేవతలకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వానంగా వర్ణిస్తారు. ఈ ఉత్సవంలో ఉమాదేవి సమేత చంద్రశేఖర్ స్వామి కొలువుదీరిన త్రిశూలంను పల్లకిలో ప్రతిష్టించి ప్రతి ఆలయం వద్ద ఆపి అక్కడి దేవతల్ని ఆహ్వానించే కార్యక్రమాల్ని కన్నుల పండువగా నిర్వహించారు.

ఎస్‌వీపురంలో 5 స్టార్ రిసార్ట్ ప్రాజెక్టులకు స్థలం అప్పగింత
జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్

అంజేరమ్మ కనుక వద్ద రిసార్ట్స్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో అధికారులు

వడమాలపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లా వడమాలపేట మండలం ఎస్వీ పురం గ్రామ పరిధిలో పర్యాటక రంగ అభివృద్ధికి మరో కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టబడింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పర్యాటక ప్రోత్సాహక విధానాలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణం నేపథ్యంలో ఒడిశాకు చెందిన ఎంఎస్ బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ఎల్ఎలోపీ సంస్థ ఆధ్వర్యంలో సుమారు 12.70 ఎకరాల్లో 5 స్టార్ డీలక్స్ రిసార్ట్ నిర్మాణం చేపడుతున్నారు. సుమారు రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ రిసార్ట్‌లో డీలక్స్ గదులు, సూట్స్, కాలేజీలు, విల్లాలు కలిపి మొత్తం 149 గదులు ఏర్పాటు చేయనున్నారు. ఆల్‌డే డైనింగ్, స్పెషాలిటీ రెస్టారెంట్లు బ్యాంక్వెట్, కాన్ఫరెన్స్ హాళ్లు, స్పా వెల్‌నెస్ సదుపాయాలు, ఇండోర్, అవుట్‌డోర్ వినోద కార్యకలాపాలు వంటి ఆధునిక వసతులు అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగాసుమారు 250 మందికి, పరోక్షంగా సుమారు 100 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. బుధవారం ఉదయం ఆంధ్రప్రదేవ్ టూరిజం రీజినల్ డైరెక్టర్, తిరుపతి హబ్, డా.ఆర్ రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక, సాంస్కృతిక శాఖ అధికారి ఎం.జనార్ధన్‌రెడ్డి, ఎంఎస్ బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ ఎల్ఎలోపీ సంస్థ అధీకృత ప్రతినిధి ప్రదీప్‌కుమార్ మొహపాత్రస్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి భూ సరిహద్దులను నిర్ధారించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరులు భూమిస్వాధీనం అప్పగింతకు సంబంధించిన ప్రక్రియలు పూర్తి చేసి హ్యాండోవర్ ధృవీకరణ పత్రంపై సంతకాలు చేశారు. ఈ ధృవీకరన పత్రాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సంస్థ ప్రతినిధికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి వంటి ప్రముఖ పుణ్యక్షేత్రానికి అంతర్జాతీయ ప్రమాణాలపర్యాటక వసతులు అవసరమని, ఇలాంటి ప్రాజెక్టులు దేశీయ, విదేశీ పర్యాటకులను మరింత ఆకర్షిస్తాయని తెలిపారు. ఈ రిసార్ట్ నిర్మాణం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహద పడుతుందని పేర్కొన్నారు. అవసరమైన అన్ని అనుమతులు సమన్వయంతో అందించి ప్రాజెక్టు పనులను త్వరితగతిన ప్రారంభించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంస్థ ప్రతినిధులకు సూచించారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా జిల్లాను రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగాతీర్చిదిద్దడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంస్థ ప్రతినిధి ప్రదీప్‌కుమార్ మొహపాత్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పర్యాటక విధానాలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణం తమ సంస్థను ఆకర్షించాయని తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టూరిజంరీజినల్ డైరెక్టర్ తిరుపతి హబ్ డా.ఆర్.రమణ ప్రసాద్,జిల్లా పర్యాటక, సాంస్కృతిక శాఖ అధికారి ఎం.జనార్ధన్‌రెడ్డి, ఎం.ఎస్.బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ ఎల్ఎలోపీ సంస్థ ప్రతినిధులు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో ముద్దాయికి రిమాండ్

చౌడేపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

హత్యాయత్నం కేసులో ముద్దాయిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ నాగేశ్వంరావు తెలిపారు. ఆయన కథనం మేరకు... మండలంలోని దిగువపల్లి పంచాయతీ యానాదిపాళెంకు చెందిన గంగులమ్మ (45)కూలీ పనులు చేసుకొంటోంది. సొంత చిన్నాన్న కుమారుడు నాగరాజ గంగాపురంలో మాంసపు దుకాణంలో పనిచేస్తున్నాడు. గంగులమ్మ భర్త మరణించడంతో ఒంటరిగా వుంటోంది. ఈక్రమంలో తన సోదరుడి ఆస్తి తనకు ఇవ్వాలని పలుమార్లు నాగరాజ అడుగుతాడు. అయితే గంగులమ్మ తిరస్కరిస్తుంది. దీంతో కోపోద్రేకుడైన నాగరాజ ఈనెల 3న మంగళవారం రాత్రి మద్యం సేవించినవాడై గంగులమ్మ ఇంటికి వెళ్ళి కొడవలితో ఆమెపై దాడి చేసాడు. దీంతో స్థానికులు గంగులమ్మను 108సేవల ద్వారా మదనపల్లి ఏరియా ఆసుపత్రికి అటు నుంచి రుయాకు తరలించారు. బాధితురాలి తండ్రి బీరప్ప ఫిర్యాదుపై కేసు నమోదు చేసి ముద్దాయి నాగరాజను కొలింపల్లి క్రాస్‌వద్ద అరెస్టు చేసి పుంగనూరు కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు ఆదేశించినట్లు ఎస్ఐ వివరించారు.

తల్లి, బిడ్డల మృతి కేసులో
భర్త, అత్త అరెస్ట్

పుత్తూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :

ఈ నెల ఏడో తేదీన పట్టణంలోని కృష్ణానగర్‌లో తల్లి పద్మ (27), ఇద్దరు ఆడ పిల్లలు ఉరేసుకుని మృతి చెందిన కేసులో మృతురాలి భర్త ఇ.శివశంకర్‌రావు (29), అత్త పద్మావతి బాయి (50)లను బుధవారం పోలీసులు అరెస్ట్ చేసి రిమాం డ్‌కు తరలించారు. సిఐ శేఖర్‌రెడ్డి తెలిపిన మేరకు వివరాలిలా వున్నాయి.పుత్తూరు రూరల్ మండలం నేసనూరు పంచాయతీ పైడిపల్లి గ్రామానికి చెందిన శివశంకర్, వి.పద్మ ఎనిమిదేళ్ల క్రితం పెద్దలను ఎదిరించి ప్రేమ వివాహం చేసుకున్నారు. పుత్తూరు పట్టణంలోని కృష్ణానగర్ మూడవ క్రాస్‌లో మోహన్ అనే టీచర్ ఇంట్లో బాడుగకు నివశిస్తున్నారు. వీరికి తేజశ్రీ (7), లాస్య (5) ఇద్దరు ఆడపిల్లలున్నారు. మృతురాలు పద్మ భర్త శివశంకర్ ఎటువంటి పనులకు పోకుండా, కుటుంబాన్ని పోషించకుండా అప్పులు చేస్తూ జులాయిగా తిరిగేవాడు. ఈ నేపథ్యంలో శివశంకర్, అతని తల్లి పద్మావతి బాయి కట్నం కోసం పద్మను వేధించేవారు. మానసికంగా వేధించడమే కాకుండా పుట్టింటికి వెళ్లి కట్నం తీసుకుని రావాలని లేని పక్షంలో ఎటైనా పోయి ఉరేసుకుని చావాలని తిట్టేవారు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన పద్మ ఈ నెల ఏడో తేదీన సాయంత్రం బాడుగకు వున్న ఇంట్లో తన ఇద్దరు పిల్లలను ఉరేసి చంపి, తాను కూడా ఉరి వేసుకుని చనిపోయింది. దీనిపై మృతురాలి సోదరి వి.తులసికార్తీక ఇచ్చిన ఫిర్యాదు మేరకు శివశంకర్‌రావు, అతని తల్లి పద్మావతి బాయిలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు సిఐ తెలిపారు.

తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ కార్యక్రమాలపై సమీక్ష
జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి కలెక్టరేట్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:

తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ కార్యక్రమాలపై తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, తుడా వైస్ చైర్మన్,జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావుతో కలసి జిల్లా కలెక్టర్ డా, ఎస్. వెంకటేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం సాయంత్రం తుడా సమావేశ మందిరంలో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ తిరుపతి పరిధిలోని చెరువుల సుందరికరణ, తుడా టవర్స్, శెట్టిపల్లి అభివృద్ధి, జిల్లాలోని మాస్టర్ ప్లాన్ రోడ్డుల అభివృద్ధి గురించి సమీక్షి చించారు. జిల్లా కలెక్టర్ మట్కాడుతూ గౌ, రాష్ట్రముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తిరుపతి పట్టణం లో గల 20 చెరువుల అభివృద్ధి చేసి సుందరికరణ చేయాలన్నారు. అందులో పేరూరు చెరువు నుండి అవిలాల చెరువు వరకు సమరు 5 కిమీ పైపు లైను వేసి అభివృద్ధి చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలి తెలిపారు. జిల్లాలో పలు మాస్టర్ ప్లాన్ రోడ్డు లను, శెట్టిపల్లి అభివృద్ధి లో భాగంగా మాస్టర్ ప్లాన్ రోడ్డుల అభివృద్ధి త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ ఈ వెంకటేశ్వర ప్రసాద్,, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, తుడా ఎస్ ఈ కె. రవీంద్రయ్య, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన, ప్లానింగ్ అధికారులు, మరియు తుడా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అన్న కాంటీన్లను పరిశుభ్రంగా ఉంచండి : కమిషనర్

తిరుపతి, ఫిబ్రవరి 11ప్రభాతవార్త:

తిరుపతినగరంలోని అన్నకాంటీన్ల పరి సరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం స్విమ్స్ కూడలిలోని అన్న క్యాంటీన్ ను కమిషనర్ పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యతతో పాటు పరిసరాలను పరిశీలించారు. పరిసరాలను, వంట పాత్రలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఆహార పదార్థాలు వృధా చేయకుండా, తగినంత అందించాలని నిర్వాహకులను ఆదేశించారు.

శ్రీశైలం మల్లన్నకు గణనాధుని పట్టువస్త్రాల బహూకరణ

కాణిపాకం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:

శ్రీశైలం శ్రీభ్రమరాంభికా సమేత మల్లికార్జునస్వామి దేవస్థానంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం తరపున బుధవారం పట్టువస్త్రాలను సమర్పించారు. ప్రతిఏటా బ్రహ్మోత్సవాల సందర్భంగా కాణిపాకం దేవస్థానం తరపున స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. ఈమేరకు కాణిపాకం ఆలయ ఛైర్మన్ వి.మణి నాయుడు, ఈఒ ఈఒ పెంచల కిషోర్, ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యులు,అర్చకులు, శ్రీశైలం చేరుకుని స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. వారికి ఛైర్మన్ రమేష్‌నాయుడు,ఈఒ శ్రీనివాసరావులు స్వామి, అమ్మవార్ల దర్శనానంతరం స్వామివారి శేషవస్త్రాలను అందజేశారు. కాణిపాకం ఆలయ సూపరెండెంట్‌లు కోదండపాణి, బాలరంగస్వామి, పాలకమండలి సభ్యులు నాగరాజులునాయుడు, సతీష్, చంద్రవేఖర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, వసంతమ్మ, కృష్ణవేణి, చంద్రకళ,రాజ్యలక్ష్మి, శ్రీశైలం దేవస్థానం అధికారులు, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

సత్వరం లేబర్ కోడ్స్ రద్దుకు డిమాండ్
నేడు సార్వత్రిక సమ్మె

చిత్తూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సత్వరం లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో గురువారం సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియుల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె నిర్వహించడానికి సిద్ధమయ్యారు. ఈ మేరకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం తెల్లవారుజాము నుండి సాయంత్రం వరకు సార్వత్రిక సమ్మె జరుగనుంది. ప్రజా వ్యతిరేక విధానాలపై నిర్వహిస్తున్న ఈ సార్వత్రిక సమ్మెకు ప్రజలందరు కలసికట్టుగా పూర్తి స్థాయి మద్దతు ఇవ్వాలని సిఐటియు, ఎఐటియుసీ నాయకులు పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో వున్న ఎన్డీఎ ప్రభుత్వం కార్మికులను బానిసలుగా చేసే విధంగా 4 లేబర్ కోడ్స్ అమలులోకి తెచ్చిందని వీటిని సత్వరం రద్దు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అలాగే విశాఖ ఉక్కు పరిశ్రమతో పాటు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను తక్షణం నిలుపుదల చేయాలని, కనీస వేతనంగా రూ.30 వేలు చెల్లించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అలాగే అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం వర్కర్లు, విఎఒ, ఆర్‌పి తదితర స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉత్తర్వులు జారీ చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అలాగే అసంఘటిక కార్మికులకు సంబంధించి పీఎఫ్, ఇఎస్ఐ, ఇన్సురెన్స్‌తో కూడిన సమగ్ర చట్టం చేయాలని, రైతులు సాగు చేసే పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి రుణాలు ఇవ్వాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ప్రజలకు రెవెన్యూ సేవలు సకాలంలో అందించాలి

– జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

కుప్పం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ప్రజలకు రెవెన్యూ సేవలను సకాలంలో అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆదేశించారు. బుధవారం కుప్పం ఆర్డీఓ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా తహశీల్దార్లు, డిటిలు, సర్వేయర్లతో కలసి రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. రీ-సర్వే సమస్యలు మరియు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు సంబంధించిన ఫిర్యాదులపై సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న రీసర్వే సమస్యలు, పిజిఆర్ఎస్ ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలన్నారు. రికార్డుల్లో పారదర్శకత, ఖచ్చితత్వం ఉండాలని ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ కేసుల పురోగతిని సమీక్షించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు విధిగా పాటించి సమస్యలు త్వరగా పరిష్కరించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులు రాజు, తహశీల్దార్లు చిట్టిబాబు, ప్రకాష్‌బాబు, సీతారాం, కౌలేష్ తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ-సర్వే పరిశీలించిన నేతలు

కుప్పం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మండలంలోని చెక్కునత్తం పంచాయతీ అడవిములకలపల్లి రెవెన్యూ పరిధి అడవిచేను గ్రామంలో రెవెన్యూ అధికారులు చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమంను తెదేపా నేతలు పరిశీలించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, కడ సభ్యుడు రామచంద్ర, కార్పోరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజ్, రాము, రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

నేడే ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లో కిసాన్ మేళ.

తిరుపతి విద్య ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, తిరుపతిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా 12 022026 (గురువారం) నాడు నిర్వహిస్తున్న "కిసాన్ మేళా" లో దక్షిణ మండలంని రైతులు, రైతు మహిళలు, గ్రామీణ యువకులు మరియు వ్యవసాయ అనుబంధ రంగాల ప్రతినిధులు అందరు పాల్గొనాలని కోరారు.ఉప కులపతి డా. ఆర్. శారద జలక్ష్మిదేవి మాట్లాడుతూ ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం రాష్ట్రంలోని రైతులందరికీ అవసరమైన నూతన సాంకేతిక పరిజ్ఞానంను ప్రదిశోధనల ద్వారా వివిధ అమాసాలైనా జీవనియంత్రణ పద్ధతులు, జీవన ఎరువులు, నూతన పంట వంగడాలు, పురుగుమందుల అవశేషాలు విశ్లేషణ, అధిక పోషణలు కలిగిన వంగడాలు, విత్తనోత్పత్తి, వ్యవసాయ యాంత్రీకరణ వంటి అంశాలలో పరిశోధనలు చేసివిస్తరణకేంద్రాలద్వారాంతులుకుఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞాణంని అందజేయడంజరుగుతుందనితెలిపారు. ఈకిసాన్‌మేళాకుతిరుపతి,అన్నమయ్య,చిత్తూర్, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు, వై.ఎస్.ఆర్.కడప జిల్లాలనుండి రైతులు ,అనుబంధ సంఘాలు, అధికారులను కిసాన్ మేళా కి వచ్చి ఇక్కడ నిర్వహించే వ్యవసాయ సాంకేతిక ప్రదర్శనను చూసి మరియు సభలో పాల్గొనాలని కోరారు.

పదో తరగతి విద్యార్థులకు ఫ్యాడ్లు పంపిణీ

నిత్యవేడు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: మండలంలోని బీసీ గురుకులలో పదో తరగతివిద్యార్థులకు టీడీపీ నాయకులు ఫ్యాడ్లు పంపిణీ చేశారు. బుధవారం సత్యవేడు మండలం పాలగుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ టీడీపీ నాయకుడు ఈశ్వరయ్య ఫ్యాడ్లను వితరణ చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ బాపూలే జ్యోతిరావు పూలే బాలుర ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ నారాయణస్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దాత ఈశ్వరయ్య, విద్యార్థులకు ఫ్యాడ్లు పంపిణీ చేశారు. మండలంలో వివిధ హైస్కూళ్ళలో చదువుతున్న 590 మంది విద్యార్థులకు ఫ్యాడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ మోహన్, ఆస్పత్రి కమిటీ హేమభూషణం, మాజీ ఎంపీటీసీ అమాసయ్య, రాధయ్య, పృథ్వీ, నాగరాజు, కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం

చిట్వేలి,ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో భాగంగా విద్యార్థుల సంక్షేమాన్ని కోరుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 1200 కోట్ల రూపాయల ఫీజు రీయంబర్స్మెంట్ ప్రకటన చేయడంతో మండల కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా బుధవారం మండల టిడిపి బాధ్యుడు కాకర్ల నాగార్జున ఆధ్వర్యంలో మంత్రి లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కాకర్ల నాగార్జున మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకుని విద్యార్థుల ఉన్నతికి పాటుపడుతూ పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ వెంకటేష్ రాజు, గ్రామ కమిటీ నాయకులు పగడాల వెంకటేష్, రవీందర్ రాజు, మించల బాలకృష్ణ యాదవ్, యూనిట్ ఇంచార్జ్ బండారు శివ, ఉప సర్పంచ్ బాలు రెడ్డియ్య, సింగన హరి, క్లస్టర్ కో ఇంచార్జ్ కట్టా గిరి బాబు, మద్దిన రంగయ్య, మాచిన దేవేంద్ర, సుబ్బరాజు, దేరంగుల సాయి, నానబాల రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు ఎస్సై కౌన్సిలింగ్.

చిట్వేలి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

స్థానిక మండల పరిధిలో వివిధ రకాల కేసుల్లో నిందితులైన రౌడీ షీటర్లకు స్థానిక ఎస్సై వినోద్ కుమార్ బుధవారం పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. మద్యం సేవించడం వల్ల వ్యక్తి ఆరోగ్య, మానసిక సమస్యలు తలెత్తి చట్ట రహిత చర్యలకు దోహదం చేస్తాయన్నారు. వీటికి యువత దూరంగా ఉండి ముఖ్యంగా తమ కుటుంబానికి, తల్లిదండ్రులకు అండగా నిలవాలన్నారు. ఒక వ్యక్తి చేసే మంచి చెడులపైనే సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. ఇతరులకు ఆదర్శంగా నిలవాలి తప్ప, దోషిగా కాదని హితువు పలికారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఎలాంటి వారిపై నైనా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, తప్పిదాలు పునరావృతం కాకుండా చూడాలని వారిని హెచ్చరించారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

రైల్వే కోడూరు డివిజన్

ఉత్తమ విద్యతోనే విద్యార్థులకు భవిష్యత్తు: ముక్కా వరలక్ష్మి

రైల్వేకోడూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

విద్యార్థులకు ఉత్తమ విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరవచ్చని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మమ్మ అన్నారు. రైల్వేకోడూరు పట్టణంలోని బుధవారం ఎస్వి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ ఎన్ శ్రీనివాసులు, డైరెక్టర్ వసుంధరల ఆధ్వ ర్యంలో 32వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాపాల్గొన్నారు.ఈసందర్భంగాఆమె మాట్లాడుతూ రైల్వే కోడూరు పట్టణంలో ఎస్వి జూనియర్ కళాశాలలో క్రమశిక్షణ ఉత్తమ ఫలితాలు సాధించడంలో ఈ కళాశాలకు చక్కటి పేరు ఉందని ఆమె అన్నారు. రానన్న పరీక్షల సమయంలో మంచి ఫలితాలను సాధించి అటు కళాశాలకు ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆమె విద్యార్థులను ఉద్దేశించి పేర్కొన్నారు. ఇప్పటికే 32 సంవత్సరాలుగా ఈ కళాశాలలో మంచి మార్కులతో విజయాలను సాధించి ఉన్నత విద్యను అభ్యసించి గొప్ప స్థానాల్లో ఉంటున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య, ఇలియాజ్ భాష, మోల, మైనార్టీ నాయకురాలు మెహతాజ్ బేగం, సుదర్శన్ రాజు, నాగమణి,తిరుపతి శేఖర్, ఆకేపాటి సుకుమార్, ఉంగరాల బ్రదర్స్ పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా వచ్చిన వరలక్ష్మమ్మ ను పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల నిరసన

రైల్వేకోడూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఎనిమిది నెలలుగా జీతాలు రాకపోవడం, 43 మందికి పిఎఫ్ జమ చేయకపోవడం పట్ల స్థానిక కార్యాలయం వద్ద నిరసనను వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు. గత రెండేళ్లుగా పనిముట్లు మరియు ఇతర సామాగ్రి ఇవ్వడం లేదని కూడా వారు ఆరోపిం చారు. ఆర్ యం టి యు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో తిరుపతి జిల్లా కన్వీనర్ జై చంద్ర పంచాయితీ నియోజకవర్గ కన్వీనర్ చెన్నయ్య, పెంచలమ్మ, పెంచలయ్య, పార్వతి, టి దేవమ్మ,డి వెంకట శేషమ్మ, యానాదమ్మ తదితరులు పాల్గొని వెంటనే తమ డిమాండ్స్ తీర్చకపోతే తప్పక ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తామని వారు తెలియజేశారు.

తెదేపా నేతలచే సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

కుప్పం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మండలంలోని చెక్కునత్తం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న లక్ష్మమ్మ, రాజప్పలకు సిఎంఆర్ఎఫ్ కింద మంజూరైన చెక్కులను బుధవారం రాష్ట్ర మొదలియార్ కార్పోరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, స్థానిక నేతలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా లబ్దిదారులు సిఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజు, నేతలు శివకుమార్, బీరప్ప, వినోద్,రాము, వెంకటాచలం, తిమ్మప్ప, ధనప్ప, సుబ్రమణి, మాదేష్, పళని, రామస్వామి పాల్గొన్నారు.

పండిట్ దీన్ దయాళ్ సేవలు మరువలేనివి

కుప్పం, ఫిబ్రవరి 11ప్రభాతవార్త

పేద ప్రజల కోసం పండిట్ దీన దయాళ్ చేసిన సేవలు మరువలేనివని బిజెపి కుప్పం ఇన్‌చార్జ్ తులసి నాథ్ పేర్కొన్నారు. బుధవారం దీనదయాళ్ వర్ధంతి స ందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నేతలు ఇంద్రకుమార్, పళని, అంజికుమార్, జగదీష్, వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్ధరాత్రి ఆస్పత్రి వైస్‌ఛైర్మన్‌చే ఆకస్మిక తనిఖీ

కుప్పం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

కుప్పం ఏరియా ఆస్ప త్రి వైస్‌ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్ మంగళవారం అర్ధరాత్రి 12గంటల అనంతరం ఏరియా ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆస్పత్రిలో రోగులకు వైద్యులు, సిబ్బంది సక్రమంగా అందుబాటులో ఉండడం లేదనే ఫిర్యాదులు అందడంతో వైస్‌ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, డైరెక్టర్ డా॥ ప్రశాంత్‌లు ఆస్పత్రిలో తనిఖీలు చేపట్టారు. వార్డుల్లో ఉన్న రోగులతో మాట్లాడి వారి అభిప్రాయం తీసుకోవడం పాటు డ్యూటీ డాక్టర్లు, వైద్య సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. రోగులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించి మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.

బిజెపినేతలచే దీన్‌దయాళ్ వర్ధంతి

శాంతిపురం, ఫిబ్రవరి11 ప్రభాతవార్త

పండిట్ దీనదయాళ్ వర్ధంతిని శాంతిపురంలో బిజెపి నేతలు నిర్వహించారు. దీనదయాళ్‌చిత్రపటానికి పూజలు చేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నేతలు కాశీనాథ్, గజే ంద్ర, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సతీమణిచే పట్టువస్త్రాల సమర్పణ

వి.కోట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

స్థానిక శ్రీ వీరాంజనేయస్వామి పుష్పపల్లకి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయం త్రం ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి సతీమణి రేణుకారెడ్డి స్థానిక తెదేపా నేతలు ఊరేగింపుగా మంగళ వాద్యాల నడమ స్వామివారికి పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకొచ్చి సమర్పించి పూజలు చేశారు. పుష్పపల్లకి సందర్భంగా కర్ణాటక, తమిళనాడు, ఆంధ్ర ప్రాంతాలనుంచి జనం అధిక సంఖ్యలో హాజరయ్యారు. రాత్రి స్వామివారిని పుష్పపల్లకిలో ఊరేగించారు. పోలీసులు గట్టి బందోబస్తు చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు రామచంద్రనాయుడు, వేర్‌హౌస్ కార్పోరేషన్ డైరెక్టర్ ఎఎం రంగనాథ్, పిఎసిఎస్ అధ్యక్షులు హరినాథరెడ్డి, నారాయణస్వామి, మాజీ ఎంపిపి సులోచన, నేతలు సుబ్బన న్న, ధీరజ్, సురేంద్ర పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లకు దూరంగా విద్యార్థులు

పెనుమూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:

విద్యార్థులను సెల్‌ఫోన్లకు దూరంగా వుంచాలని గీతం యూనివర్సిటీ అధ్యాపకులు రాఘవేందర్‌రెడ్డి సూచించారు. స్థానిక శ్రీవిద్య పాఠశాలలో బుధవారం సెల్‌ఫోన్ల వినియోగంపై విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ సెల్‌ఫోన్లు చూడటం వల్ల మెదడులో డిపోమైన్ అనే రసాయనం ఎక్కువై ఉత్పత్తి అవ్వడం వల్ల మానవ శరీరంలో నిస్పృహ, నిరుత్సాహం కలిగి మనిషిని నిస్తేజపరచి చేయవలసిన కార్యక్రమాలు, పనుల పట్ల అశ్రద్ధ ఏర్పడి మనిషి మనుగడకే ప్రమాదంగా మారుతుందన్నారు. వరల్డ్ రికార్డ్ అచీవర్ జయప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లలు సెల్‌ఫోన్లు చూడటం వల్ల కళ్ళు, మెదడు దెబ్బతిని చదువుల్లో సైతం రాణించలేకపోతున్నారన్నారు. పిల్లలు సెల్‌ఫోన్లు చూడటం పూర్తిగా మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవిద్య పాఠశాల కరెస్పాండెంట్‌జయచంద్రారెడ్డి,హెడ్మాస్టర్ గిరిధర్, గీతం కళాశాల అధ్యాపకులు రేవతి, శేఖర్‌బాబు పాల్గొన్నారు.

ప్రజా హృదయాల్లో చిరస్మరణీయుడు గంటసాల

చిత్తూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: సినీ పరిశ్రమలో ధ్రువ తారగా నిలిచి, తన మధురమైన గానంతో ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడుగా గాయకుడు గంటసాల నిలిచిపోయారని జిల్లా ఘంటసాల సంఘ అధ్యక్షులు రవికుమార్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి రాఘవులులు అన్నారు. ఘంటసాల 50వ వర్ధంతి పురస్కరించుకుని బుధవారం చిత్తూరు గాంధీ విగ్రహం ఆవరణలో జిల్లా ఘంటసాల సంఘం ఆధ్వర్యంలో సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సంద్భంగా వీరు మాట్లాడుతూ ఘంటసాల పాడిన పాటలు సూర్యుడు, చంద్రులు వున్నంతవరకు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలుస్తాయన్నారు. ఘంటసాల నేటితరం గాయకులకు ఆదర్శమన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం తొలి ఆస్థాన విద్వాంసుడుగా వుండి ఘంటసాల ఎన్నో భక్తిపాటలతో భక్తులకు భక్తి పారవశ్యంను అందించారన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక బాలాజీ, త్యాగరాజులునాయుడు, శివశంకర్‌రెడ్డి, సుందరమూర్తి, షణ్ముగం, మధుసూధన్, కోడి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నారా లోకేష్ చిత్ర పటానికి పాలాభిషేకం

పెనగలూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

తిరుపతి జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం మండలంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నేడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్ర పటానికి పెనగలూరు మండల పార్టీ అధ్యక్షుడు ఎంజర్ల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకాన్ని నిర్వహించారు. బుధవారం మండల తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో మంత్రి నారా లోకేష్ చిత్ర పటానికి పాలా భిషేకం అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు రూ. 1200 కోట్లు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని పేద విద్యార్థుల కుటుంబాలలో సంతోషాన్ని నింపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు నాగినేని రామ్ ప్రసాద్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల రవి కుమార్, తుమ్మల రమణయ్య నాయుడు, పాలూరి సుధాకర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జీ పుచ్చకాయల సుబ్రహ్మ ణ్యం, గంగాధర్,తాటిబోయినధనయ్య,నాగినేనిమురళీ,కొండ్లగారివెంకటయ్య,రాజంగారిపెంచలయ్యపాల్గొన్నారు.

నేడు ఉచిత జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి: ఏపిఎం

రైల్వేకోడూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని వెలుగు కార్యాలయం నందు జరగనున్న జాబ్ మేళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏపిఎం వసుంధర తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బూఓషన్ మరియు డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో మహిళలకు ఉద్యోగ అవకాశాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. ఈ ఉద్యోగాలు రేణిగుంట ఎయిర్పోర్టు సమీపంలో ఉన్న ఐఫోన్ ఛార్జింగ్ తయారు చేయు కంపెనీలలో మహిళలకు ప్రత్యేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని కోడూరు మండలంలో ఉన్న నిరుద్యోగ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ ఉద్యోగాలు పదవ తరగతి నుండి డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ వారికి అర్హత. వయసు 18 నుండి 30 సంవత్సరాల లోపు ఉండాలని తెలియజేశారు. ముఖ్యంగా కంపెనీ పని సమయంలో ఉచిత భోజన, ఉచిత బస్సు సౌకర్యం మరియు ప్రావిడెంట్ ఫండ్ సదుపాయం ఉందని తెలిపారు.

చింత సూచన కుమారి మృతి బాధాకరం...

ఓబులవారిపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

ఓబులవారిపల్లి మండలం సంజీవపురం గ్రామానికి చెందిన చింత సృజనకుమారి 58 సంవత్సరాలు మృతి బాధాకరమని టిడిపి ఇన్చార్జి కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మి అన్నారు. బుధవారం ఆమె నివాసంలో సృజన కుమారి భౌతిక గాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, మంచికి మానవత్వానికి మారుపేరు అన్నారు,ఆకస్మికంగా మృతి చెందడం ఎంతో బాధించిందని మొదటి నుంచి కుటుంబ సభ్యులు లాగా మెలిగి ప్రేమ అభిమానాలు పంచేవారన్నారు ఈ కార్యక్రమంలో ముక్కాసాయివిశాల్ రెడ్డిశివమాలరఘునాథరెడ్డిమల్లికార్జునరెడ్డి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

ఎఐఎంఎస్ఆర్‌లో క్లినికల్ మీటింగ్

– చర్మ, శిశు వైద్య కేసులపై చర్చ

చిత్తూరుహెల్త్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఎఐఎంఎస్ఆర్)లో బుధవారం క్లినికల్ మీటింగ్ నిర్వహించారు. డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి నాలెడ్జ్ సెంటర్‌లోని సెమినార్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో డెర్మటాలజీ, పీడియాట్రిక్స్ విభాగాల ఆధ్వర్యంలో కేస్ ప్రెజెంటేషన్లు ఇచ్చారు. డెర్మటాలజీ విభాగానికి చెందిన పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్ జస్వంతి 'ఎరిత్రోడెర్మా అన్‌మాస్క్డ్' అంవంపై ప్రెజెంటేషన్ ఇచ్చారు. సోరియాసిస్ తీవ్ర రూపం దాల్చినపుడు రోగులపై పడే దీర్ఘకాలిక ప్రభావాలు, చికిత్సా విధానాలను వివరించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఇవి రవికాంత్ మోడరేటర్‌గా డాక్టర్ బిఎస్ సింధు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరించారు. పీడియాట్రిక్స్ విభాగానికి చెందిన పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్ విజయదుర్గ చిన్నారుల్లో పాల్పబుల్ కేస్ ఆధారిత చర్చ అంశంపై వివరించారు. చిన్నారుల్లో కన్పించే లక్షణాలు, నిర్ధారణ పద్ధతులు, చికిత్సా విధానాలపై చర్చ జరిగింది. ఈ సెషన్‌కు ప్రొఫెసర్, హెచ్ఓడి డాక్టర్ వి.రాజేష్‌కుమార్ మోడరేటర్‌గా డాక్టర్ పి.మురళీ ఛైర్‌పర్సన్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎఐఎంఎస్ఆర్ అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్ మాట్లాడుతూ విద్యార్థులు క్లినికల్ కేసులను విశ్లేషణాత్మక దృష్టితో అధ్యయనం చేయాలని సూచించారు. సాక్ష్యాధారిత వైద్య పద్ధతులను అనుసరించడం ద్వారా రోగులకు ఉత్తమ వైద్యసేవలు అందించవచ్చునన్నారు. ఇలాంటి సమావేశాలు వైద్య విద్యార్థుల నైపుణ్యాల పెంపుకు దోహదపడుతాయన్నారు.

వేసవిలో మంచినీటి సమస్యకు ప్రాధాన్యత : గువ్వల

చౌడేపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

రానున్న వేసవిని దృష్టిలో వుంచుకొని మండలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి) అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక మండల పరిపాలనాభవనంలోని ఎంపిడిఓ, తహశీల్దార్, విబీ జీ రామ్‌జీ, వెలుగు కార్యాలయాల్లో ఆయా అధికారులతో సమావేశమయ్యారు. వేసవిలో అధికారులందరూ ప్రజలకు అందుబాటులో వుండాలన్నారు. స్కీమ్‌బోర్లు, పైపులైన్లు, ఓవర్‌హెడ్ ట్యాంకుల మరమ్మత్తులు, విద్యుత్ కనెక్షన్లు వంటివాటిపై ముఖ్యంగా శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం అధికారుల పనితీరును అడిగి తెలుసుకొన్నారు. తహశీల్దార్ భూపతిపార్వతి, ఎంపిడిఓ లీలామాధవి, తేదేపా నాయకులు ఆవుల రామచంద్రయ్య, పూల చంద్రమౌళి, శ్రీధర్‌రాజు(గిరి), బోయకొండ సుబ్బు, సోమశేఖర్, పవన్‌కుమార్, ముని, కళ్యాణ్, అర్జున్, ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బంతిపూల సాగుపై రైతులకు అవగాహన సదస్సు

రామకుప్పం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

కొత్త రకం బంతిపూల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. బుధవారం రాజు పేటలోని సుధాకర్ రెడ్డి రైతు పొలంలో బంతి సాగులో కొత్త రకానికి మిగిలిన రకాలకు తేడా గురించి తెలియజేశారు. కొమ్మ దృఢత్వం పూలు నాణ్యత, నిల్వ కాలము ఎక్కువగా ఉంటుందని రైతులు దీనిపై మొగ్గు చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా పూల మొక్కలు సబ్సిడీలు అందిస్తుందని వివరించారు. రైతులకు హంద్రీనీవా జలాలతో కుప్పం ప్రాంతం పంటల సాగుకు అనువైన ప్రదేశం అన్నారు. ఈ కార్యక్రమంలో పీకే ఎమ్ ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, ఏఎంసి చైర్మన్ జిఎం రాజు,కుప్పం మున్సిపాలిటీ చైర్మన్ సెల్వరాజు, టిడిపి మండల అధ్యక్ష , మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి,కుప్పం, రామకుప్పం జనసేన అధ్యక్షుడు నరేష్, హరీష్,రైతు సంఘం అధ్యక్షుడు చలపతి, ఉద్యాన అధికారి రామాంజనేయులు, విశ్రాంత జిల్లా అధికారి మధుసూధన రెడ్డి, సంచాలకులు కోటేశ్వరరావు, పల్లవి, శివారెడ్డి, ఉద్యానవన అధికారులుడింపు ప్రియా, వింధ్య, శాంతిపురం ,రామకుప్పం, గుడిపల్లి,పూల సాగు రైతులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి

బైరెడ్డిపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

బైరెడ్డిపల్లి మండలం బేలుపల్లి పంచాయతీ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ నందు ఆంగ్ల ఉ

ఓవరాల్ చాంఫియన్స్ ఎన్ఎస్యూ.

తిరుపతి విద్య, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ముగిసిన యూత్ కల్చరల్ ఫెస్ట్ .జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో గత నాలుగు రోజులగా జరిగిన నేషనల్ సాంస్కిట్ స్టూడెంట్స్ కల్చరల్ ఫెస్ట్ 2026 ఘనంగా ముగిసింది.బుధవారం వర్సిటీలో జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్వీయూ రెక్టార్ ప్రొఫెసర్ అప్పారావు విచ్చేసి మాట్లాడుతూ కళలు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసే సాధనాలని, ప్రతి విద్యార్థి తనలో టాలెంట్ గుర్తించి దాన్ని అనుసరించి ముందుకు సాగాలని సూచించారు. అఖిల భారతీయ స్థాయిలో ఇటువంటి చక్కటి యువ మహోత్సవం ఏర్పాటు చేయడం విద్యార్థులకు ప్రయోజనకరమన్నారు. అనంతరం వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, అతిథులతో కలసి ఆయన యూత్ ఫెస్టో ఓవరాల్ ఛాంపియన్స్ నిలిచిన తిరుపతి జాతీయ సంస్కృత వర్సిటీ విద్యార్థులకు ట్రోఫీ, బహుమతులను, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లీనా చంద్ర, డాక్టర్ ధర్మదాసన్ సితార, అధ్యాపకులు, దేశంలో పలు వర్సిటీల నుంచి విచ్చేసి విద్యార్థులు పాల్గొన్నారు

తలకోన క్షేత్రమునకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు.

తిరుపతి రవాణ, ఫిబ్రవరి 11 ప్రభాత వార్త

మహాశివరాత్రి 2026 సందర్భంగా ప్రముఖ తలకోన క్షేత్రమునకు నకు ప్రత్యేక సర్వీసులు నడుపుట గురించి తిరుపతి డిపో మేనేజర్ కే .సురేంద్ర కుమార్ ,డిపోలోని అన్ని అసోసియేషన్ ప్రతినిధులతో ప్రత్యేక కో ఆర్డినేషన్ మీటింగ్ బుధవారం ఏర్పాటు చేయడమైనది.ఈ సమావేశంలో తలకోన క్షేత్రమునకు గత సంవత్సరం నడిపిన ప్రత్యేక సర్వీసుల గురించి , ఈ సంవత్సరం నడపవలసిన ప్రత్యేక సర్వీసుల గురించి విపులంగా చర్చించారు. ఈ సంవత్సరం స్త్రీశక్తి పథకం అమల్లో ఉన్నందున దానికనుగుణంగా తిరుపతి నుంచి తలకోనకు 80 ప్రత్యేక సర్వీసులు,అలాగే కోడూరు నుండి తలకోనకు 50 ప్రత్యేక సర్వీసులు నడపాలని, అందుకు డిపోలోని ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారములు అందించాలని కోరడమైనది.ఈ సమావేశంలో డిపో మేనేజర్ , ట్రాఫిక్ ఇంచార్జ్ వేణు తో పాటు ట్రాఫిక్ గ్యారేజ్ సూపర్వైజర్లు, అలాగే అన్ని అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బాల్య వివాహ రహిత భారత్ లక్ష్యం

డిఎంసి కృష్ణమంజరి

చంద్రగిరి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: బాల్య వివాహ రహిత భారత్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సి వుందని జిల్లా మిషన్ శక్తి కోఆర్డినేటర్ (డిఎంసి) కృష్ణమంజరి అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం నాంది సోషల్ వెల్ఫేర్ ఎంపవర్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రసాద్ అధ్యక్షతన బాల్య వివాహ రహిత సమాజం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరుపతి, చిత్తూరు జిల్లాలో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను వివరించారు. అదేవిధంగా చంద్రగిరి సిఐ సురేష్‌కుమార్ మాట్లాడుతూ మీ భవిష్యత్తు మీచేతుల్లో వుంటుందని అన్నారు. సెల్ ఫోన్ వినియోగం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, లక్ష్యసాధనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం నాంధి ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అనర్థాలపై మహిళలు, బాలికలను చైతన్యవంతులను గావించి అప్రమత్తం చేయడమే లక్ష్యంగా నాంధీ సంస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తహశీల్దార్ శివరామసుబ్బయ్య, ప్రిన్సిపాల్ రమణ, ఎంపిడిఓ అమర్‌నాథ్ రెడ్డి, ఎ ంఈఓ శ్రీవరం లలితకుమారి, హెచ్ఎం వెంకటరమణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

తహశీల్దార్ మధుసూదన్ రావు

రామచంద్రాపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: ప్రభుత్వ భూములను ఆక్రమణకు యత్నిస్తే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ మధుసూదన్ రావు హెచ్చరించారు. బుధవారం సి.రామాపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 96లో ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకుని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మండలంలో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమించడానికి ప్రయత్ని ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ ఝాన్సీ, విఆర్ఏలు పాల్గొన్నారు.

మహా శివరాత్రిని వైభవంగా నిర్వహించండి

ఆలయ అసిస్టెంట్ కమిషనర్ రామకృష్ణ

పుత్తూరు రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షిసమేత, శ్రీసదాశివేశ్వర ఆలయంలో ఈ నెల 15న నిర్వహించనున్న మహా శివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా జరిపేందుకు కట్టుది ట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఏ.సి.రామకృష్ణ ఆదేశించా రు. బుధవారం ఉదయం 10 గంటలకు ఆలయాన్ని సందర్శించిన ఆయన ఏర్పాట్లను పరిశీలించి ఆలయ ఈవో జయకుమార్‌కు పలు సూచనలు,సలహాలు అందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తాగునీటిసౌకర్యం, క్యూలైన్ల ఏర్పాటు, చంటి పిల్లలకు పాలు అందించే ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే మహా శివరాత్రి సందర్భంగా ప్రసాదం అందించే దాతల పేర్లను తప్పనిసరిగా ప్లెక్సీల రూపంలో ప్రదర్శించాలని స్పష్టం చేశారు. ఆలయ కాంప్లెక్స్‌ని కూల్చివేయకుండా, కోర్టు అనుకూల ఉత్తర్వుల ద్వారా ఆలయ ఆధీనంలోకి తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దిలీప్‌కుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ తరగతులు

పాకాల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

పాకాల మండలం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర నందు గత మూడు రోజుల నుండి కళాశాల ఎన్ఎస్ఎస్, తిరుపతి రామచంద్ర మిషన్ వారి ఆధ్వర్యంలో ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు రాబోయే పరీక్షల ఒత్తిడిని తట్టుకునేందుకు కళాశాల ప్రిన్సిపల్ వి ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో తిరుపతి రామచంద్ర మిషన్ నుండి శిక్షకులు ఎం హరికృష్ణ, కే కృష్ణకుమారి ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ శిక్షణ తరగతులలో భాగంగా మొదటి రోజు రిలాక్స్ అగుటకు మరియు చైతన్య విస్తరణ గురించి, రెండవ రోజు నిర్మూతీకరణ గురించి, మూడవరోజు అంతరాత్మతో అనుసంధానం గురించి వివరంగా విపులీకరించారు. అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో గానం చేయటం అదృష్టం

శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సాంస్కృతిక వేదికపై గానం చేయటానికి తనకు అవకాశం రావటం తన పూర్వజన్మ సుకృతమని గాయని సొంటి గీతామాధురి అన్నారు. బుధవారం రాత్రి ఇక్కడి గురుదక్షిణామూర్తి వేదిక మీద ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొనటం శివయ్య గురించి గానం చేసే అవకాశం కల్పించిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. శివుడు నాట్య ప్రియుడంటారు. ఇక్కడ ఆయన గురించి గానం చేసే అవకాశం కల్పించారన్నారు. తన జన్మ ధన్యం అన్నారు.ఈ సందర్భంగా గీతామాధురి భక్తుల్ని భక్తి తన్మయత్వంలో ముంచుతూ ఉత్సాహపరుస్తూ శివ భక్తిగీతాలను ఆలపించి మైమరపించారు.శంభో శంకర హరహర మహాదేవ భరత వేదముగా, నిరంతనా ట్యంగా, మహాకనకదుర్గ,గురుదేవా, నారాయణాది, ముకుందా ముకుందా అంటూ ఆలపిస్తుంటే భక్తుల తన్మయత్వంతో పరవశించారు.వారి బృందం సంగీత బృందం అందించిన సంగీతం భక్తులను ఆకట్టు కుంది.ఇఓడిబాపిరెడ్డి, బొజ్జలబృందమ్మ, బి.రేణుకాదేవి,సుమతితదితరులుముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.

తెలుగుదేశం పార్టీకి మిన్నల్ సేవలు

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీకి బిసి నాయకుడు వన్నెకుల క్షత్రియులకు చెందిన ఆయన సేవలు అనిర్వచనీయం అని బుధవారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పలువురు వక్తలు అభినందించారు. వన్నెకుల క్షత్రియ సంఘం తరఫున, అలాగే శ్రీకాళహస్తి మున్సిపల్ వైస్ చైర్మెన్‌గా మిన్నల్ రవి పార్టీ అభివృద్ధికి ప్రజల్లో పార్టీని తీసుకెళ్ళటంలో కృషి చేసారన్నారు. పార్టీ అభివృద్ధితో పాటు పార్టీ కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకొవటంలో ఆయన ఎంతో సేవలందించారన్నారు.మిన్నల్ రవి జన్మదిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయనకు సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమాల్లో గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రెడ్డివారి గురువారెడ్డి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎం.ఉమేష్‌రావు, బీమాల బాస్కర్,ముదిరాజ్, డివి నారాయణ వజ్రం కిషోర్, చిల్లకూరుమణి, కోట చంద్రశేఖర్, హరి,మునిరెడ్డి,షేక్ మహాబూబ్‌బాషా,సయ్యద్ చాంద్ బాషా, గాజుల భరత్, పూల శేఖర్, షేక్ ఖాదర్‌బాషా, చందు,గంగనపల్లి రమేష్,,కృష్ణమూర్తి సయ్యద్ ఆదిల్,ప్రభాకర్,సులేమాన్,పోలూరు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బిఐచే టీ.షర్టులు వితరణ

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా చే బుధవారం ఆలయ ఉద్యోగులకు టీ.షర్టులను అందించారు. బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న దరిమిలా వివిధ సంస్థలు విరాళాలను అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీపాద సేవకులకు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా 200 మందికి పంచెలు,టీషర్టులు అందించారు. వీటిని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రుషితారెడ్డి ద్వారా ఆలయ ఇఓ బాపిరెడ్డి తెలుగుదేశం నాయకులు పొన్నారావు, మునిరాజాయాదవ్,సుమతి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్‌కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలకు గ్రంథాలయ పుస్తకాలు వితరణ

విజయపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:

మండలంలోని శ్రీహరిపురం ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులు సూపరరాజు సురేష్ 5 వేలు విలువగల గ్రంథాలయ పుస్తకాలను వితరణగా బుధవారం ఎంఈవో హరిప్రసాద్‌వర్మకు అందజేశారు. నీతి కథలు, పెద్ద బాలశిక్ష, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, నైతిక విలువలు పెంపొందించే పుస్త కాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు ప్రతిరోజు విధిగా పుస్తక పఠనం కొనసాగించాలని ఎంఈవో ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో దాత సురేష్‌ని ఎంఈవో అభినందించగా, ప్రధానోపాధ్యా యులు వెంకమ్మరాజు, ఉపాధ్యాయులు సూరలక్ష్మి, సురేష్, సుబ్రహ్మణ్యం, సుజాత పాల్గొన్నారు.

వైసీపీ గ్రామ కమిటీ ఏర్పాటుపై సమీక్ష సమావేశం

విజయపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:

మాజీ మంత్రి రోజా ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం మండలంలోని ఇళ్ళత్తూరు గ్రామ పంచాయతీలో వైసీపీ నూతన గ్రామ కమిటీ ఏర్పాటుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ అబ్జర్వర్‌తో పాటు పార్టీ మండల అధ్యక్షుడు జి.శివరాజు సమక్షంలోస్థానిక నాయకులతో చర్చించి, గ్రామ కమిటీల ఏర్పాటు ప్రక్రియ చేపట్టారు. అలాగే జగనన్న ప్రవేశపెట్టిన వైసీపీ క్యాడర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం కింద కమిటీ సభ్యుల వివరాలను నమోదు చేసి రిజిస్ట్రేషన్ పూర్తిచేశారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త నమోదు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని కమిటీల నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.

గోపుర కలశాలకు ప్రత్యేక పూజలు

నాగలాపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:

నాగలాపురం టీటీడీ అనుబంధంలో ఉన్న శ్రీ వేదనారాయణస్వామి ఆలయంలో 17వ తేదీ నుంచి 22 వరకు ఆలయ జీర్ణోద్ధారణ మహా సంప్రోక్షణ కార్యక్రమాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా బుధవారం 19 గోపుర కలశాలు ఆలయానికి చేరాయి. ఆ కలశాలకు ఆగమ సలహాదారు పి.కె. వరదన్ సలహా మేరకు ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజు బట్టాచార్యులు బుధవారం కలశపూజ నిర్వహించారు. కలశ పూజ అనంతరం ఆలయ సూపరింటెండెంట్ ధర్మయ్య ఆధ్వర్యంలో కలశాలను మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. ఆలయ అధికారులు పాల్గొన్నారు.

అధునాతన మేధో సంపత్తికి స్వర్గధామం ఎన్ఎస్యు.

తిరుపతి విద్య, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

జాతీయ సంస్కృత వర్సిటీలో పరమాచార్య గురుకులం ప్రారంభమైనప్పటి నుంచి వర్సిటీ అధునాతన మేధో సంపత్తికి స్వర్గధామంగా మారిందని వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి పేర్కొన్నారు.వర్సిటీ అద్వైత వేదాంత విభాగం ఆధ్వర్యంలో శ్రీహర్షరచించిన ఖండన ఖండఖాద్యమ్ అనే గ్రంథంపై పదిరోజుల పాటు గ్రంథాధ్యయన అధ్యాపన అనే అంశపై అంతర్జాతీయ వర్క్ షాపు వర్సిటీలో ప్రారంభమైంది. వర్క్ షాపు ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ వర్సిటీలో అత్యంత పద్ధతిలో బోధించడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ శ్రద్ధతో ఖండన ఖండఖాద్యం గ్రంథాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. అనంతరం కంచి కామకోటి పీఠాధిపతులు పూజ్యశ్రీ శ్రీ శ్రీ జగద్గురు శ్రీమద్ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి ఆన్లైన్లో తన సందేశాన్ని అందించారు. ప్రతి ఒక్కరు కూడా ఈ గ్రంథాన్ని భక్తిశ్రద్ధలతో అధ్యయనం చేయాలని, సంరక్షణకు ప్రతి వ్యక్తి ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో అతిథుల చేతుల మీదుగా ఖండన ఖండ ఖాద్య ద్యుమణి పుస్తకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అద్వైత వేదాంత విభాగాధిపతి, పరమాచార్య గురుకుల డైరెక్టర్ ప్రొఫెసర్ గణపతి భట్, మద్రాస్ సంస్కృత కళాశాల ప్రొఫెసర్ మణి ద్రావిడ , ప్రొఫెసర్ సతీష్, డాక్టర్ నాగరాజ్ భట్, డాక్టర్ శ్రీహరి శివరాం ధాయగూడే, డాక్టర్ షిండే మనోజ్ అధ్యాపకులు, దేశంలోని పలు వర్సిటీల నుంచి అధ్యాపకులు, పండితులు, విదేశాలలోని సంస్కృత విద్వాంసులు హాజరయ్యారు.

మంత్రి సర్బానంద సోనోవాల్ జీని సత్కరించిన పి సి రాయులు.

తిరుపతి విద్య ఫిబ్రవరి 11 ప్రభాత వార్త

ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా సభ్యుడు, సౌత్ సెంట్రల్ రైల్వే జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడు , ఓడరేవులు, షిప్పింగ్ , జలమార్గాల మంత్రిత్వ శాఖ సభ్యుడు (హిందీ సలాహ్కార్ కమిటీ) డాక్టర్ పి. సి. రాయలు, కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ , జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ జీని సత్కరించారు.ఈ సందర్భంగా, మూడు సంవత్సరాల పాటు హిందీ సలాహ్కార్ కమిటీ సభ్యుడిగా నామినేట్ అయిన తర్వాత డాక్టర్ పి. సి. రాయలు గౌరవనీయ మంత్రికి తన మర్యాద మరియు కృతజ్ఞతలు తెలిపారు.భారత ప్రభుత్వ భాషా విధానానికి అనుగుణంగా, మంత్రిత్వ శాఖ యొక్క అన్ని అధికారిక సమాచార ప్రసారాలు , కార్యకలాపాలలో హిందీని సమర్థవంతంగా అమలు చేయడం , ప్రోత్సహించడం పట్ల తన నిబద్ధతను డాక్టర్ పి. సి. రాయలు హామీ ఇచ్చారు.పరిపాలనలో హిందీ వాడకాన్ని బలోపేతం చేయడంలో సేవ చేయడానికి , దోహదపడే అవకాశం ఇచ్చినందుకు ఆయన మంత్రిత్వ శాఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్వి లా కళాశాలలో ఘనంగా న్యాయోత్సవం

తిరుపతి విద్య, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ఎస్వియుకి అనుబంధంగా ఉన్న శ్రీ వెంకటేశ్వర న్యాయ కళాశాలలో న్యాయోత్సవం 2026ను ఘనంగా నిర్వహించారు. స్థానిక తనపల్లి క్రాస్ వద్ద ఉన్న ఆ కళాశాలలో ఈనెల 3 నుంచి 9వ తేదీ వరకు న్యాయోత్సవం 2026 పేరుతో విద్యార్థులకు క్రీడలు, సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో పోటీలలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి మొదటి, తృతీయబహుమతులు పొందిన సుద్దరాశి రోహిత్, లంకె నిత్య జీవన్ కు అందజేశారు. న్యాయవాది గొప్పతనాన్ని గురించి ప్రదర్శించబడిన నాటక ప్రదర్శనలో ప్రత్యేక బహుమతి పొందిన అసనాపురం ప్రవీణ్, ముప్పాల అపరాజితతో పాటు ఆ నాటకంలో పాల్గొన్న విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అత్తోరినీ జనరల్ అఫ్ ఇండియా ఆర్ వెంకట ముని, జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, నేషనల్ లా యూనివర్సిటీ ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు, ఎస్వియు విసి నరసింగరావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, రెక్టర్ సిహెచ్. అప్పారావు, కె. సుధారాణి, కారస్పాండెంట్ ఏవి సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ బత్తుల కొండలరావు, అధ్యాపకులు, లా విద్యార్థులు పాల్గొన్నారు.

ఇగ్నోలో ప్రవేశాలకు ఆహ్వానం

తిరుపతి విద్య ఫిబ్రవరి 11 ప్రభాత వార్త

శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల నందు ఇగ్నో స్టడీ సెంటర్ లో పీజీ, యూజీ,డిప్లొమా,సర్టిఫికెట్ కోర్సుల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డా. వై. మల్లికార్జున రావు తెలియజేస్తున్నారు.ఆసక్తి కల విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని ఒక ప్రకటనలో తెలి పారు. దరఖాస్తుల కొరకు ఇగ్నోయూ వెబ్సైటు(డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. ఇగ్నో యూ. ఏసి. ఇన్) నందు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవటానికి ఆఖరు తేదీ 28.02.2026 ఈ అవకాశాన్ని విద్యార్థులుసద్వినియోగంచేసుకోగలరనితెలిపారు.ఈఫోనేనెంబర్‌కు 9848533623 సంప్రదించాలని తెల్లిపారు.

అటానమస్ హోదాలో సీకాం డిగ్రీ ఫలితాలు విడుదల

తిరుపతి విద్య ఫిబ్రవరి 11 ప్రభాత వార్త

స్థానిక అన్నమయ్య సర్కిల్ సమీపంలోని సీకాం డిగ్రీ కళాశాల అటానమస్ హోదా పొందిన సాధించిన తర్వాత డిగ్రీ కోర్సులకు సంబంధించి తొలి సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసింది.ఈ మేరకు బుధవారం ఎస్వీయూలో వీసీ టాటా నర్సింగరావు,రిజిస్ట్రార్ భూపతినాయుడు ఫలితాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సీకాం విద్యాసంస్థల అధినేత డాక్టర్ టీ సురేంద్రనాథరెడ్డి, డైరెక్టర్ టి ప్రణీత్ స్వరూప్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎం మునిరాజ్ పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

ప్రోటోకాల్‌ని గాలికి వదిలేసిన అధికారులు

నాగలాపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:

మండలంలోని సురుటుపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ పల్లికొండేశ్వర ఆలయ దేవస్థానంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కానీ సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంకి మల్లీ అవమానం జరిగింది. శ్రీ పల్లికొండేశ్వర ఆలయ దేవస్థానం ప్రవేశ ద్వారం ఇరువైపులా తమిళ, తెలుగులో ఆహ్వాన పత్రికను పెద్ద బ్యానర్ రూపంలో ఉంచారు. అందులో ప్రోగ్రాం కో-ఆర్డినేటర్, ఆలయ చైర్మన్ కార్య నిర్వాహక అధికారి లత పేర్లు మాత్రమే ముద్రించి ఉన్నారు. ఎమ్మెల్యేకి ప్రోటోకాల్ ప్రకారం ఆదిమూలం పేరు లేదు. అక్కడ ఉన్న కొంతమందిని వివరణ కోరగా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ అయినటువంటి శంకర్‌రెడ్డి ఆదేశాల మేరకు చైర్మన్ పద్మనాభరాజు, బోర్డు సభ్యుడు శ్రీనివాసులు నాయుడు ఏర్పాటు చేశారని తెలిపారు.

కుష్టు వ్యాధి లేని సమాజం కోసం కృషి

వడమాలపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:

కుష్టు వ్యాధి లేనిసమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని వడమాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు హర్షవర్ధన్, సందీప్ తెలిపారు. మండలంలోని వడమాల గ్రామంలో డీపీఎంఆర్ ప్రోగ్రామ్ బుధవారం జరిగింది. సచివాలయం పరిధిలో ఉన్నటు వంటిస్కూలులో స్పర్శ అవగాహన సదస్సును నిర్వహించి స్పర్శలేని మచ్చలను కనుగొనాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో పురుషోత్తంరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ మురళి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రాస్ ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

రేణిగుంట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

రేణిగుంట మండలం అంకమ్మ నాయుడు మిట్ట గ్రామంలో రాస్ మహిళ జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఉచిత మెగా పశు వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామం చుట్టుపక్కల ప్రాంతాల పశు రైతులు తమ జీవాలను శిబిరానికి తీసుకొచ్చారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం పశు వైద్యాధికారి డాక్టర్ అనూష బృందం పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పశువులు వాటి దూడలకు పిడుదుల నివారణ కోసం మందులు పిచికారి చేశారు. కొన్ని పశువులకు గర్భకోశ చికిత్సలు అందించారు. కార్యక్రమంలో రాస్ అధికారులు రవి, అన్బలగాన్, రామానుజులు, శంకరయ్య, స్వాతి, ఇందుమతి తదితరులు పాల్గొన్నారు...

పారిశుద్ధ కార్మికుల కడుపులు కొట్టొద్దు...

రేణిగుంట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

సమాజంలోని కుళ్ళును కడిగి, చెత్తను ఎత్తి పరిసరాలకు శుభ్రతను చేకూర్చే పారిశుద్ధ్య కార్మికుల కడుపులు కొట్టొద్దని పారిశుధ్య కార్మికులు రేణిగుంట పంచాయతీ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వంటా వార్పు నిర్వహించి బుధవారం రెండవ రోజు తమ నిరసనను వ్యక్తపరిచారు. న్యాయ సమ్మతమైన తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. నవంబర్ నెల జీతం తక్షణం ఇవ్వాలన్నారు. రేణిగుంట పక్కనున్న తూకివాకం పంచాయతీలో కార్మికులకు 18 వేల జీతం ఇస్తుండగా రేణిగుంట పంచాయతీ కార్మికులకు కేవలం 15 వేల జీతం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం తమకు జీతాలు పెంచి, అరియర్స్ అందించి, యూనిఫామ్, గ్లౌజులు, సబ్బులు ఇవ్వకపోతే సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సెక్రెటరీ రాధాకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి వైయస్ మణి, నియోజకవర్గ అధ్యక్షుడు కార్తీక్, పంచాయతీ కార్మికులు సుబ్బరాజు, చంద్రకళ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు జరగకుండా అంగన్‌వాడీ కార్యకర్తలు నిఘా

– ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి

కేవీబీ పురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: 15వతేదీ మహా శివరాత్రి సందర్భంగా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి, అమ్మవార్లకు కల్యాణోత్సవం జరుగుతుంది. ఆ సందర్భంగా వివాహాలకు వివాహాలు చేసుకునే వారిని గుర్తించాలని అ

సూళ్ళూరుపేట డివిజన్

రు॥2.60 కోట్ల నిధులు సేకరణ లక్ష్యం

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: 2025-26 ఆర్థిక సంవత్సరానికి సూళ్లూరుపేట అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ రెండు కోట్ల 60 లక్షల నిధులు సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్ వెల్లడించారు. బుధవారం మార్కెటింగ్ కమిటీ సమావేశ మందిరంలో సూళ్లూరుపేట, తడ, దొరవారి సత్రం మండలాలకు చెందిన రైస్ మిల్లుల యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రైస్ మిల్లులకు సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో లక్ష్యసాధనలో భాగంగా ఇప్పటివరకు 90 లక్షల 97 వేల రూపాయలు వసూలై 34.99 శాతం లక్ష్యం సాధించినట్లు ఆకుతోట రమేష్ తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలో సేకరించేందుకు సహకరించాలని ఆయన రైస్ మిల్లర్లను కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి విజిలెన్స్ టీమ్ సభ్యుడు జిఎస్ ప్రసాద్, కార్యదర్శి రామమ్మ, సిబ్బంది కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణ పై అవగాహన

వాకాడు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: దోమల నివారణపై తగు సూచనలు సలహాలు సహాయ వ్యవసాయ సంచాలకులు నాగార్జునసాగర్ రైతులకు అవగాహన కల్పించారు. బుధవారం మండలంలోని తిరుమూరు గ్రామంలో ఏవో దీప ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాగార్జునసాగర్ మాట్లాడుతూ ఈ సీజన్లో దామ నివారణ పై చర్యలుతో పాటు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఈ పంట రైతులకు అవగాహన కల్పించారు. వాకాడు ఏవో దీప మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్, రైతులు తామే క్రాప్ బుకింగ్ చేసుకోవడం వంటి కార్యక్రమ పై రైతులకు తగు సూచనలు సలహాలు తోపాటు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు దయాకర్, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ ఉన్నత పాఠశాల స్థలం కబ్జాకు ప్రయత్నం

వెంకటగిరి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: కోట్లాది రూపాయలు విలువచేసే జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల స్థలాన్ని కొందరు కబ్జా చేసే ప్రయత్నాలు చేస్తున్నట్లు బిజెపి మాజీ అసెంబ్లీ కన్వీనర్ టీటీ మనీ తెలిపారు. పట్టణంలోని క్రాస్ రోడ్ వద్ద ఉన్న జెడ్పి హైస్కూల్ గ్రౌండ్ స్థలం దక్కిలి మండలానికి చెందిన వారికీ ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. 5ఎకరాల స్థలం పెరియవరం పంచాయతీ పరిధిలోని 161 సర్వే నంబర్ ముగ్గురు మూడు భాగాలు గా విభజన పంచుకున్నట్లు తెలిపారు. దామోదర మురుగయ్య నాయుడు, యాచమనేని హరి నాయుడు, మోపూరు తిరుపాల్ నాయుడు కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమిని వారు బోగస్ పత్రాలతో కబ్జా చేయుటకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. అధికారులపై రాజకీయ వత్తిడిలు చేస్తున్నట్లు తెలిపారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ రామకృష్ణ చొరవ తీసుకుని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

దేవదేవుడితోనే పెట్టుకున్నారు..వైసీపీ భూస్థాపితం

డక్కిలి,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: తిరుమల వెంకటేశ్వరసామి స్వామి లడ్డును కల్తీ చేసి వందల కోట్లు అక్రమార్జించిన వైసీపీ నాయకులు కల్తీ జరగలేదని ప్రకటనలు చేయడం స్వామి వారి భక్తులు ఎవ్వరూ నమ్మే స్థితిలో లేరని మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు డక్కిలి మండల టీడీపీ అధ్యక్షుడు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డిలు తెలిపారు. లడ్డు తయారీలో కల్తీ ఉంది, లడ్డులో ఉయోగించే నెయ్యిలో పలు రకాల వాటిని కలిపి ఉన్యాయని పలువురు భక్తులు ఫిర్యాదు చేసినా వాటిని బుట్టదాఖలు చేశారని ఆరోపించారు. అయితే వైసీపీ నాయకులు రాజకీయ మనుగడ కోసం లడ్డు తయారీలో కల్తీ జరగలేదని ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు చెంచయ్య యాదవ్, సునీల్, సర్వేపపల్లి రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రినిటీ ఆరోగ్య సంజీవిని సంస్థచే వైద్య చికిత్సలు

నాయుడుపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: మండలం లోని అరవపేరిమిడి మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు రోటరీ క్లబ్ వారు అమ్మ ఫౌండేషన్ సౌజన్యంతో 400 మంది విద్యార్థిని విద్యార్థులకు సరిపడా దుస్తులను ఉచితంగా అందించారు. అదే విధంగా ట్రినిటీ ఆరోగ్య సంజీవిని సంస్థ సౌజన్యంతో గ్రామంలోని 100 మంది పెద్దలకు, 150 విద్యార్థులకు ట్రినిటీ హాస్పిటల్ డాక్టర్ సందీప్, డాక్టర్ దీప్తి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగరయ్య మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్, ట్రినిటీ ఆరోగ్య సంజీవిని, సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఇప్పటివరకు నాయుడుపేట చుట్టుపక్క ప్రాంతాల నందు ఎస్టి, ఎస్సీ కాలనీ నందు పేద విద్యార్థులకు ఉచితంగా 5000 జతలు దుస్తులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్య, సెక్రటరీ బి. సుబ్రమణ్యం, రామ్మోహన్, శంకర్‌లాల్, చంద్రశేఖర్, సుధీర్, ట్రినిటి హాస్పిటల్ సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తనిఖీ పక్కాగా నిర్వహించాలి

డక్కిలి,ఫిబ్రవరి 11ప్రభాతవార్త: డక్కిలి మండలంలో జరగననున్న ఉపాధి హమీ పనుల తనిఖీ పక్కాగా నిర్వహించాలి మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, మాదావాయ పాళెం సోసైటీ అధ్యక్షుడు ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు తెలిపారు. బుధవారం స్థానిక ఉపాధి హమీ కార్యాలయంలో ఉపాధి హమీ సామాజిక తనిఖీ బృందంతో సమన్వయ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ అన్నీ పంచాయితీల్లో జరిగిన ఉపాధి హమీ పనులను తనిఖీ బృందం క్షుణంగా తనిఖీ చేసి విచారణ నివేదికను సామాజిక బహిరంగ సభలో వివరించాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ ఉఆధ్యక్షుడు గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, ఎపీవోలు కుమారస్వామి, లక్ష్మీనారాయణ,ఈసీ దామోదరరాజు. టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు సామాజిక తనిఖీ బృందం పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి ఫల సరుకులు పంపిణీ

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: మండలంలోని మన్నేముత్తేరి గ్రామంలో ఉన్న వృద్ధాశ్రమానికి శ్రీసిటీలోని రాక్‌వర్ట్ కంపెనీ ఎం.డి. శైలేష్‌కుమార్ సింగ్ కుమారుడు శరాన్ష్ జన్మదినాన్ని పురస్కరించు కుని బుధవారం ఫల సరుకులను అందజేశారు. నెలరోజులకు సరిపడా సరుకులతో వృద్ధులకు ఆహారం తయారు చేసి అందజేయాలని శైలేష్‌కుమార్ సింగ్, వృద్ధాశ్రమం నిర్వాహకులు మస్తాన్‌బాబును కోరారు. ఈ కార్యక్రమంలో రాక్‌వర్ట్ కంపెనీకి చెందిన మోహన్‌బాబు, రమేష్, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ ఫాస్ట్ రైల్లో దట్టమైన పొగలు

నాయుడుపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: జోద్‌పూర్ నుంచి తాంబరం వెళ్లే సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైల్లో పోగలు వ్యాపించడంతో రైలును నాయుడు పేటలో నిలిపివేసిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. జోద్‌పూర్ నుంచి తాంబరంకు వెళుతున్న 22664 నంబర్ రైల్లో ఎస్3 బోగి వద్ద బ్రైక్ బైండింగ్ వల్ల పోగలు రావడంతో రైలును నాయుడుపేట రైల్వేస్టేషన్‌లో నిలిపి వేశారు. సకాలంలో స్పందించిన రైల్వే అధికారులు వెంటనే ఎస్ 3 బోగి వద్దకు చేరుకుని పోగలు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. అనంతరం సమస్యను పరిష్కరించి రైలును కొనసాగించారు. ఎస్3 బోగిలో పోగలు వ్యాపించడంతో ప్రయాణికులు కొంత భయాందోళనకు గురైయ్యారు.

గంజాయి స్మగ్లింగ్‌పై సిఐ రమణ

వెంకటగిరి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: గంజాయి స్మగ్లింగ్ పై గట్టిగా ఏర్పాటు చేసినట్లు సీఐ ఏవి రమణ తెలిపారు. వెంకటగిరి పట్టణంలోని పార్సిల్స్ కార్యాలయాలు, రైల్వే స్టేషన్స్, ఆర్టీసీ బస్టాండ్లను తనిఖీ చేశారు. గంజాయి వ్యాపారం పై నిఘా ఉంచినట్లు తెలిపారు. పార్సిల్ నిర్వాహకులు కచ్చితంగా వచ్చే పార్టీలను పరిశీలించాలని తెలిపారు.

ఐటీ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

వెంకటగిరి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: రాష్ట్ర ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలను మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకొని వెళ్లారు. పాఠశాలల అభివృద్ధికి నిధులు కావాలని కోరారు.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: భారతీయ జనసంఘ్ నేత పడిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతిని బిజెపి పట్టణ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు బెజవాడ విజయమ్మ, ముతుకు కోటయ్య గౌడ్, పి.సూరిబాబు, నూతలపాటి శ్రీనివాసులు, పాకం శివ, శశికుమార్, వాసుకుమార్ గౌడ్, హైమావతి, సావిత్రమ్మ, రాంబాబు, అభిషేక్ జైన్, శరవణ కుమార్, అత్తిరాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కమ్మవారిపల్లి గ్రామంలోనే జన్మించారు

వెంకటగిరి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దక్కిలి మండలం కమ్మవారిపల్లి గ్రామంలోనే జన్మించాలని మాజీ ఏఎంసి చైర్మన్ పులికల్లు రాజేశ్వరరావు తెలిపారు. వైసీపీ నేతలు కొందరు ఎమ్మెల్యే రామకృష్ణ కడప జిల్లా చిట్వేలుకు చెందిన వారని విమర్శించడంపై తెలుగుదేశం పార్టీ నాయకులు ఖండించారు. టిడిపి కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, రాజ్యలక్ష్మి, రామ్ కుమార్‌రెడ్డిలో 40 సంవత్సరాల నుండి వెంకటగిరిలో ఉన్న వారు స్థానికులు కాదని తెలిపారు. ఎమ్మెల్యే రామకృష్ణ తండ్రి కడప జిల్లా చిట్వేలుకు చెందిన ఆయనని కమ్మవారిపల్లెలో వివాహం చేసుకొని ఇక్కడే ఉండిపోయారని తెలిపారు. ఎమ్మెల్యే రామకృష్ణ నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశారని తెలిపారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ విశ్వనాథం, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, పట్టణ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, నాయకులు ఆనంద్, రామకృష్ణ, వెంకటాచలం, జనసేన నాయకులు రాధమ్మ, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం

బాలాయపల్లి ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త) మండలంలోని సుబ్రహ్మణ్యం గ్రామంలో వెలసి ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం శివరాత్రి వేడుకలకు ముస్తాబు చేశారు. ఎంతో పురాతనమైన ఈ ఆలయంలో శివరాత్రికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

వైసిపి నాయకులు ప్రమాణం చేయగలరా!

నాయుడుపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: తిరుమల శ్రీవారి ప్రసాదంలడ్డులో కల్తీ జరగలేదని వైసీపీ నాయకులు తిరుమల వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ప్రమాణం చేయగలరా అని చిట్టమూరు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి, మాజీ జడ్పిటిసి సభ్యులు గుంపర్ల చిన్నారావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అబద్దాన్ని నిజం చేయాలాని వైసిపి నాయకులు తాపత్రయ పడుతున్నారని విమర్శించారు. తమ ఉనికిని కోల్పోతామని వైసిపి నాయకులు భయపడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలు వైసిపి ఆగడాలను గమనిస్తున్నారని తెలిపారు. వైసిపి నాయకులు భ్రమలో నుండి బయటకు వచ్చి బహిరంగంగా ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆ ప్రకటనలో తెలియజేశారు.

ఆలయ అర్చకులకు... మడి వస్త్రాలు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాల సందర్భంగా కొన్ని సంప్రదాయాల్ని ఆచరించటం అనవాయితీ. ఈ నేపథ్యంలో మంగళవారం ఆలయంలోని స్వామి గర్భగుడి ఎదురుగా ఏర్పాటు చేసిన ధ్వజస్థంభం వద్ద ధ్వజపూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయంలోని అర్చకులు, వేదపండితులు, పౌరోహితులకు 'మడి వస్త్రాల్ని' ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టె సాయిప్రసాద్,ఇఓ డి.బాపిరెడ్డిలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఓ మోహన్, విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం, సూపరింటెండెంట్ నాగభూషనం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శివయ్య ధ్వజారోహణానికి 3984చీరలు

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వ రుని ధ్వజారోహణానికి స్థానిక భక్తులు చీరలు అంది ంచి తమ మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ. శివయ్యకు ధ్వజారోహణం సందర్భంగా చీరలు అందించేందుకు వచ్చిన మహిళా భక్తులకు అధిక ప్రాధాన్యత కల్పించారు. గతంలో ఏర్పడ్డ గందరగోళం దృష్ట్యా ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్, ఇఓ డి.బాపిరెడ్డి వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. గత ఏడాది 3984 చీరలు వస్తే, ఈ ఏడాది భక్తులు 4వేలుపైచిలుకు చీరలు అందిం చారని వీటిని ధ్వజారోహణంపై అధిరోహించినట్లు ఆలయాధికారుల తెలిపారు. గతంలో ఆలయం లోపల తీసుకునే వారు.అయితే ఈ ఏడాది ఇఓ బాపిరెడ్డి ఈ సేకరణను 2 గేటు వద్ద ఏర్పాటు చేసారు.

మాజీ ఎంఎల్ఏ అనుచరులతో మాల ధారణ

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం శివభక్తుల సందడి చోటు చేసుకుంది. గత కొన్ని సంవత్సరాలుగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తాను శివమాల ధరించి తన అనుచరులను కూడా మాల ధరింపజేశారు. బుధవారం ఉదయం స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆయన ఆయన అనుచరులు భక్తి శ్రద్ధలతో 'శివమాలను' ధరించారు. మాజీ ఎంఎల్ఏతో పాటు ఆయన తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి, మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,పార్టీలో మధుసూధనరెడ్డిని అనుసరిస్తున్న బుల్లెట్ జయశ్యాం, మాజీ మండలాధ్యక్షుడు కోవి చంద్రయ్యనాయుడు, అర్కాట్ ముత్తు, శ్రీరాములు గౌడ్, నారాయణ, గంగాధరం,కుమార్, యోగా, అమర్,బలరాం, మణి, జివికే రెడ్డి, దనేష్, సతీష్, సురేష్, మాస్,సురేష్, సాయి,సుధీర్ తదితరులున్నారు. అంతేకాక పట్టణానికి చెందిన పలువురు వ్యాపారస్తులు, శివభక్తులు ఈ ఏడాది అధిక సంఖ్యలో మాల ధరించి కనబడుతున్నారు.

శివయ్యకు...మల్లికార్జునుని సారె

(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)

శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీశైలంలో వెలసిన శ్రీబ్రమరాంబ సమేత మల్లి కార్జున్ స్వామి ఆలయం తరపున సారెను అందించారు. శ్రీశైలం ఆలయ ఎఇఓ హరిదాసు, ధర్మకర్తల మండలి సభ్యులు సుబ్బులక్ష్మీలచే పట్టువస్త్రాలను తీసుకువచ్చారు. జ్ఞాన ప్రసూ నాంబ అతిథి గృహాల నుంచి మేళ తాళాలు మంగళవాయిద్యాలతో వేడకగా సారెను ఊరేగింపుగా రాగా, దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఇఓ బాపిరెడ్డి, ఎఇఓ మోహన్, ఎపిఆర్ఓ రవిలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో శ్రీశైలం దేవస్థానం ప్రధానార్చకులు నాగరాజు శాస్త్రి, వేదపండితులు పృధ్వీ, అర్చకులు చైతన్య,పవన్‌కుమార్,లు రాగా వారికి ధర్మకర్తల మండలి ఘనస్వాగతం పలికారు. సారెను అందించిన వారికి వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

ధూర్జటి సాంస్కృతిక వేదికపై నేడు 12.02.2026 గురువారం

వాహన సేవలు ఉదయం: సూర్యప్రభ వాహనం,చప్పర వాహనం, రాత్రి భూత శుక వాహనం

సాంస్కృతిక కార్యక్రమాలు:

రాత్రి 7 గంటలకు: సంగీత సామ్రాట్,డ్రమ్స్ కళాకారుడు,సంగీత కళాకారుడు డ్రమ్స్ శివమణిచే' కార్యక్రమాలు, ఉ॥ 10గంటలకు తిరుపతికి చెందినడాక్టర్ చాముండేశ్వరరావు చే ప్రవచనాలు

10.30గం.కు శారద శర్మచే సంగీత కచ్చేరి, వీణావాయిద్యం
11.00గం.కు కావలికి చెందిన పద్మావతి,శ్రీదేవిలచే సంగీతం
11.30గం.కు విజయవాడకు చెందిన రాజేశ్వరి చే కూచిపూడి నృత్య ప్రదర్శన
12గం.కు తిరుపతికి చెందిన సాదవై సంగీత నృత్యకళాకారిణిచే భరత నాట్యం
12.30గం.కుశ్రీకాళహస్తికి చెందిన మనస్విని చే భరత నాట్యం
1గంటలకు తిరుపతికి చెందిన రుషివాణి డాన్స్ అకాడమి భరతనాట్యం
1.30గం.కు తిరుపతికి చెందిన వెంకటేశ్వర్లుచే హరికథా
2.30గం.కు శ్రీకాళహస్తికి చెందిన కిరణ్మయిచే భరతనాట్యం
3.00గం.కు శ్రీకాళహస్తికి చెందిన బాలకృష్ణచే భక్తి విభావరి
3.30గం.కు శ్రీకాళహస్తి అరవకొత్తూరుకు చెందిన ఎం సుభాష్‌చే భక్తిరంజని
4.00గం.కు వి.కోటకు చెందిన కవితచే భక్తి రంజని
4.30గం.కు విజయవాడకు చెందిన ప్రసాద్‌చే సంగీతం
4.45గం.కు హైదరాబాదుకు చెందిన సింధూజాచే భరతనాట్యం
5.00గం.కు శ్రీకాళహస్తి వాసవి మహిళా మండలిచే భక్తిరంజని
6.00గం.కు శ్రీకాళహసికి చెందిన వర్షిణిచే భరతనాట్యం
6.30గం.కు నెల్లూరుకు చెందిన బాలార్కచే భక్తి రంజని
రాత్రి9గం.కు శ్రీకాళహస్తికి చెందిన దివ్యాంకచే భరతనాట్యం,
9.30గం.కు ధర్మవరం సాయికృపా నృత్యకళానికేతన్‌చే భరతనాట్యం
10గం.కు విజయవాడకు చెందిన కోదండరామయ్యచే భక్తి రంజని
10.30గం.కు నెల్లూరు కళాంజలిచే గయోపాఖ్యానం, సత్యహరిశ్చంద్ర, దేవనర్తకి నాటకం
11.30గం.కు పల్లం పేటకు చెందిన వెంకటేశ్వరనాట్య మండలిచే శ్రీకృష్ణరాయబారం నాటకం
12.30గం.కు నెల్లూరుకు చెందిన వెంకటేశ్వనాట్యమండలి చే 'చౌచౌ' నాటకం
1.30గం.కు నెల్లూరుకు చెందిన దుర్గా నాట్యమండలిచి శ్రీకృష్ణార్జున యుద్ధం

తవ్వి వదిలేశారు...ప్రజలకు ఇబ్బందులు

ప్రభుత్వం మారినా పరిస్థితిలో మార్పు లేదు

పుత్తూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : ఒక డ్రైనేజీ నిర్మాణం నిమిత్తం రోడ్డును తవ్విన కాంట్రాక్టర్ రోజుల తరబడి పని పూర్తి చేయకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రూరల్ మండలం పరిధిలోని కెబిఆర్ పురం పంచాయతీ దేవసేనాపురంలో సుమారు రూ. 5 లక్షల రూపాయల అంచనా వ్యయంతో డ్రైనేజీ నిర్మాణం చేపట్టారు. డ్రైనేజీ కోసం గ్రామం నుంచి రాకపోకలు సాగించే రోడ్డును అడ్డంగా తవ్వారు. అయితే తవ్విన తర్వాత రోడ్డు దాటడానికి ప్రజలకు కాంట్రాక్టర్, సంబంధిత అధికారులు గాని ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయలేదు. సరికదా తవ్విన గోతిని అలాగే వదిలేశారు. రోజుల తరబడి డ్రైనేజీ నిర్మాణంలో జాప్యం జరుగుతుండడం వల్ల స్థానికులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఉదయం వేళల్లో స్కూలు బస్సులు ఇళ్ల వద్దకు వచ్చే వీలు లేకపోవడంతో తల్లితండ్రులు తమ పిల్లలను కొంచెం దూరం వున్న దళితవాడ వరకూ నడిపించుకుని వెళ్లి అక్కడ స్కూలు బస్సులు ఎక్కిస్తున్నారు. కొన్ని రోజులుగా తాము పడుతున్న ఇబ్బందిని ఎంపిడిఓ దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదని వాపోతున్నారు. ఇదిలా వుండగా కాంట్రాక్టర్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి కావడంతో ఆ ప్రభుత్వం మారి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు డ్రైనేజి నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించాల్సి వుంది.

భగవద్గీతను అర్థాలతో వివరించిన ప్రవాసిని

(శ్రీకాళహస్తి-రూరల్, ప్రభాతవార్త)

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రారంభమైన శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాల వేదికపై బుధవారం ఉదయం శ్రీకాళహస్తికి చెందిన ప్రవాసిని భగవద్గీతలోని శ్లోకాలను, శివరుద్ర పారాయణాన్ని అద్భుతంగా పఠించారు. భగద్గీత శ్లోకాలకు అర్థాలను చక్కగా వివరించారు.ఈ సందర్భంగా ఆ చిన్నారిని ధర్మకర్తల మండలి సభ్యుడు దండి రాఘవయ్య సత్కరించారు. ఆలయం తరపున ప్రశంసా పత్రాన్ని అందించారు.

ఘంటసాలకు... ఘన నివాళి

తిరుపతి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: ఘంటసాల గానకళాపీఠం ఆధ్వర్యంలో మధుర గాయకుడు పద్మశ్రీ ఘంటసాల 52వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి సమర్పించారు. బుధవారం వి వి మహల్ సర్కిల్ వున్న ఘంటసాల విగ్రహానికి గానకళా పీఠం అధ్యక్షుడు మల్లం విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పుష్పాంజలి సమర్పించి ఘంటసాల పాడిన అలనాటి మధుర గీతాలను పలువురు గాయకులు ఆలపించి స్వర నివాళులర్పించారు. బిజెపి నాయకుడు పి.నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామిపై ఘంటసాల ఆలపించిన పాటలు, భగవద్గీత అజరామరంగా అందరిచెవుల్లో మారుమోగుతుంటుందని అన్నారు. కార్యక్రమంలో టిటిడి ఎంప్లాయిస్ యూనియన్ మాజీ అధ్యక్షుడు మల్లం మోహన్ రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త దుగాండ్ల కుమారస్వామి రెడ్డి,ప్రముఖ గాయకులు సోము ఉమాపతి, నాయని మధు, టిటిడి ఉద్యోగులు వెంకటేష్, సాయిబాబా, ఘంటసాల అభిమానులు పాల్గొన్నారు.

భోళాశంకరుని సన్నిధికి పుష్పాల శోభితం

-ఆలయం లోపల ఆకర్షణీయ విద్యుత్తు వెలుగులు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: భోళాశంకరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు స్థానిక పూల సరఫరా కాంట్రాక్టర్ ద్వారా చేయాలని నిర్ణయం తీసుకొని ముస్తాబు చేస్తున్నారు. చూపరులను అకట్టుకునే విధంగా చామంతి పూలతో ఆకర్షణీయం చేస్తున్నారు. గోపురాల వద్ద శోభాయమానంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు స్వాగతం చెబుతూ పూల స్వాగతం ఏర్పాటు చేసారు. బయట పూలతో స్వాగతాలు, లోపల విద్యుత్‌దీపాలతో కనువిందు కల్పించే విధంగా తీర్చిదిద్దిన ఏర్పాట్లను చూసి సంబర పడుతున్నారు. ఇప్పటికే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమై రెండు రోజులు గడిచాయి. త్రినేత్ర అతిధిగృహం వద్ద నుంచి ఆలయంలోని ప్రవేశించుటకు ముందు పరిశీలిస్తే వేయి కన్నులు చాలవన్నట్లు దృశ్యం కనబడుతుంది. దీనికి తోడు పుష్పాలతో అలంలకరణ ఇంకా ఎంతో అందంగా ఉంది.మొగిలిపూల తోరణాలు భక్తుల్ని ఆకట్టుకుంటున్నాయి. రెండు రోజుల ఉత్సవాల్లో భక్తులు సమయపాలన గురించి ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆలయ కార్యనిర్వహాణాధికారి డి.బాపిరెడ్డి వారి సిబ్బంది ఎప్పటికప్పుడు సంప్రదాయాలు, సంస్కృతి, పూజా విధానాలకు సంబంధించి పట్టించుకోవటం, సమయపాలనకు సంబంధించి సిబ్బందికి మార్గనిర్ధేశం చేస్తున్నారు.

గుడిమల్లంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం